విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 09, ఆగస్టు 2024

కస్తూరిబా బాలికల పాఠశాల సందర్శన

విశాలాంధ్ర-గుత్తి: స్థానిక కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలను గురువారం మండలన్యాయ సేవా సమితి చైర్మన్, ఆరో అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి సందర్శించారు. ముందుగా వారికి పాఠశాల ప్రిన్సిపాల్ రుద్రాక్షి స్వాగతం పలికారు.అనంతరం కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో లీగల్ లిటరసీ క్యాంప్ ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గుత్తి మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, ఆరో అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి పాఠశాలలు పునఃప్రారంభమై 2 నెలలు అయిన తరుణంలో బాలికల సౌకర్యార్థం వసతి గృహములు,క్లాస్ రూములు, వంటగది, బాత్రూంలుక్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ బాలికల సౌకర్యార్థం ఏవైనా సమస్యలు వచ్చినచో మండల న్యాయ సేవ సమితి లో ఫిర్యాదు చేయాలన్నారు. సంబంధిత అధికారులను పిలిపించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రుద్రాక్షి,ప్యానల్ అడ్వకేట్ వి.సి గంగాధర్ కుమార్, కోర్టు సిబ్బంది, టైపిస్ట్ ఎస్.సాదిక్ వలి పాల్గొన్నారు.

కామ్రేడ్, ఎం.వి. రమణ మృతి సీపీఐకి తీరని లోటు

తన పార్థివదేహాన్ని వైద్య కళాశాలకు అందించిన త్యాగశీలి...
ఆయన ఆశయాలను కొనసాగిస్తాం...సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం :కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్, ఎం.వి.రమణ అనారోగ్యంతో మృతి చెందడం సీపీఐకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పేర్కొన్నారు. బుధవారం ఎం.వి.రమణ ఆకస్మిక మృతి చెందడంతో ఆయన పార్థివ దేహాన్ని గురువారం పార్టీ కార్యాలయంలో ఉంచడంతో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం నుంచి ఊరేగింపుగా ప్రభుత్వం మెడికల్ కళాశాలకు ఆయన పార్థివ దేహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యులు, సిపిఐ అగ్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి ఎం.వి. రమణ మృతి పట్ల తాను ఎం.వి .రమణ యూనివర్సిటీలో ఎంఏ ఎకనామిక్ అభ్యసించడం జరిగిందని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో తనతో పాటు ఉద్యమిస్తూ కన్వీనర్ గా పనిచేసిన గొప్ప వ్యక్తి, గొప్ప నిజాయితీపరులు,ఆయన మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేస్తూ సందేశాన్ని పంపించడం జరిగిందన్నారు. అనంత జిల్లాకు వచ్చిన తర్వాత ఎం .వి. రమణ విద్యార్థి యువజన నాయకులుగా పల్లె,పల్లెలు కాలిబాటన నడిచినటువంటి గొప్ప నాయకుడు అన్నారు. నీలం రాజశేఖర్ రెడ్డి సలహా సూచన మేరకు కమ్యూనిస్టు పార్టీ లో తాలూకా కార్యదర్శిగా కళ్యాణ్ దుర్గం లో తదుపరి జిల్లా కార్యదర్శిగా పది సంవత్సరాల పాటు పని చేయడం జరిగిందన్నారు. అప్పట్లో భూసంస్కరణ చట్టం వచ్చిన తర్వాత ప్రభుత్వం అడగకముందే 35 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన సమాజానికి దిశా నిర్దేశం చేయడం కోసం మెడికల్ కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తన మరణాంతరం తన దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించాలని కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు ఎంతో మనోధైర్యంతో వారి తండ్రి కోరిక మేరకు వైద్య కళాశాలకు అందించడం గొప్ప త్యాగ గుణం అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

కామ్రేడ్ ఎంవి రమణ మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-యాడికి: భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఎం.వి.రమణ మృతి పార్టీకి తీరనిలోటని మండలం సీపీఐ నాయకులు పేర్కొన్నారు,హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ చదువుతున్నప్పుడు విద్యార్థి ఉద్యమాల పట్ల ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ లో చేరి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి విద్యార్థి కన్వీనర్ గా, కమ్యూనిస్టు ఉద్యమాల పైన, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాల పైన నిరంతరం రైతు, కార్మిక, నిరుపేద బడుగు బలహీన వర్గాలు సమస్యల కోసం ఎనలేని కృషి చేశారనీ,కామ్రేడ్ ఎంవి రమణ మృతి భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)కి తీరని లోటన్నారు. కామ్రేడ్ ఎం.వి.రమణ మృతి పట్ల కుటుంబ సభ్యులకు సిపిఐ ,రైతు సంఘం నియోజకవర్గ, మండల నాయకులు ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం నాయకులు వెంకటరాముడు యాదవ్, ఓబిరెడ్డి, శ్రీరాములు, సిపిఐ సీనియర్ నాయకులు జూటూరు బషీర్, మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు ఆయన మృతి కి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీపీఐ సీనియర్ నాయకుడు ఎం.వి రమణ మృతికి ఎమ్మెల్యే దగ్గుపాటి సంతాపం

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం జిల్లాలో ఒక కమ్యూనిస్టు దిగ్గజం నేలకొరిగిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సిపిఐ సీనియర్ నాయకుడు ఎం.వి రమణ మృతి విషయం తెలుసుకొని ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యక్తిగత కారణాలు నేపథ్యంలో హైదరాబాదులో ఉన్న ఆయన ఫోన్ ద్వారా రమణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ రమణ అంతిమయాత్రలో పాల్గొనాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. జిల్లా సిపిఐ కార్యాలయంలో ఎం.వి రమణ భౌతిక కాయానికి టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు ఇతర టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఎంవి రమణ ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ లో ఆయన కీలకంగా వ్యవహరించారని విద్యార్థుల హక్కుల కోసం పోరాటాలు చేశారన్నారు. రైతులు, పేదల పక్షాన ఎన్నో ఉద్యమాలు చేపట్టారని అన్నారు. విశాఖ ఉక్కు. ఆంధ్రుల హక్కు ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. అలాంటి నాయకుడును కోల్పోవడం సిపిఐ పార్టీకి మాత్రమే కాకుండా జిల్లా ప్రజలకు కూడా ఒక లోటు అని అభిప్రాయపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలలోకి రావాలనుకుంటున్న వారికి ఎం.వి. రమణ లాంటివారు స్ఫూర్తిగా ఉంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : మండల నూతన తహసీల్దార్‌గా మహబూబ్‌బాషా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం తహసీల్దార్‌ను కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్‌ను కోరారు. తహసీల్దార్ సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోనియా సీన, అబ్బాస్, పామిడి సుహేబ్ దార్, దేవరకొండ రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండల నూతన తహసీల్దార్ గామునివేలు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలుగుదేశంపార్టీ మండల నాయకులు గురువారం తహసీల్దార్‌ను కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ ను కోరారు. తహసీల్దార్ సన్మానించిన వారిలో ఆ పార్టీ మండల నాయకులు, బాలరాంరెడ్డి, కేశవరెడ్డి, జగనతరెడ్డి, అప్పారావు, వెంకటేశులు,, బాబు, గోవిందు, కుమార్ లు పాల్గొన్నారు

పాఠశాలకు సీఐ ఆర్థికసాయం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని వేములపాడులోని ప్రాథమికోన్నత పాఠశాలకు గురువారం సీఐ నాగార్జునరెడ్డి రూ. 10 వేల ఆర్థిక సాయం చేసి తమ ఉదారత చాటుకున్నాడు. వేములపాడులో ఎస్ఎంసి ఎన్నికల విధులలో భాగంగా విచ్చేసిన సీఐ నాగార్జునరెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ఉపాధ్యాయుల పట్ల బాధ్యతగా మెలగాలని,తన బాల్యం మొత్తం ప్రభుత్వ పాఠశాలలో కొనసాగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణ పెంపొందించాలన్నారు. పిల్లలకు సెల్ ఫోన్ అలవాటు దూరం చేసి వారి భవిష్యత్తు కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.

పశు గణన నమోదు పక్కాగా చేపట్టాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: 21వ అఖిలభారత పశుగణన సెప్టెంబర్ 1 నుంచి మొదలు కానున్నదని ఈకార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పక్కా గణాంకాలు నమోదు చేయాలని పశుసంవర్ధక శాఖ జీడి డా. వై.సుబ్రహ్మణ్యం సూచించారు. పశుగణన అంశంపై ఏన్యూమరేటర్లకు సూపర్వైజర్లకు స్థానిక లయన్స్ క్లబ్ ఆవరణలో గురువారం ఆయన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.పశుగణనలో చేపట్టాల్సిన విధులు, బాధ్యతలు తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామాల వారుగా షెడ్యూలు యాప్‌లో ఎలా నమోదు చేయాలి అనే అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. పశువులు, గేదలు, గొర్రెలు, మేకలు కుక్కలు, పందలు, గాడిదలు, గుర్రాలు ఏనుగులు, వంటేలు, ఇలా ఎన్ని రకాల జంతువులు ఉన్న వాటి వివరాలు పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా పక్కాగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ గణాంకాలు వచ్చే రెండు మూడేళ్లకు పథక నిర్దేశన బడ్జెట్ కేటాయింపులకు ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉరవకొండ డివిజన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్వ్యూలపై సన్నద్ధత

విశాలాంధ-జేఎన్టీయూఏ: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు గురువారంఇంటర్వ్యూలపై ట్రాన్స్ఫర్మేషన్ కోచ్ మాస్టర్, సొసైటీ జనరల్, పూర్వ విద్యార్థి రవీంద్రనాథ్ సవాలి సన్నద్ధతపై నైపుణ్యాలను నేర్పించారు. ఇంటర్వ్యూ.. ఉద్యోగి అన్వేషణ, అధ్యయనం, కంపెనీలపై పరిపూర్ణ జ్ఞాన సంపద, సాఫ్ట్ స్కిల్స్, ముందస్తు ఇంటర్వ్యూల సన్నద్ధత, విలువల, కంపెనీల వ్యూహాలకు తగ్గట్టుగా ఆధునిక సాంకేతిక పద్ధతిని అలవర్చుకోవడంపై వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఏవి పవన్ కుమార్, సహాయ ఆచార్యులు, ఈ ఈ ఈ విభాగం అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

రీ సర్వే భూ వివాదానికి పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర- బొమ్మనహాల్ : వైసీపీ ప్రభుత్వంలో భూముల రీ సర్వే తో జరిగిన భూ వివాదాలన్నింటిని పరిష్కరం చేయాలని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరెడ్డి,మాజీ జడ్పీటీసీ వాణిజగన్నాథ్‌రెడ్డి, కన్వీనర్ బలరాం రెడ్డి కోరారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మునివేలును కలిసి మండల సమస్యలపై అయన దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా రీసర్వే చేసి పాసుపుస్తకాల్లో విస్తీర్ణం, పేర్లు తప్పులు నమోదయాయని దీంతో గ్రామాల్లో భూతగాదాలు చోటు చేసుకుంటున్నాయని పరిష్కరించాలన్నారు.పలు గ్రామాల్లో1బి,అడంగల్ రావడంలేదని తహసిల్దార్ దృష్టికి తీసుకోచ్చారు.కార్యక్రమంలో తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేశులు, టీడీపీ సీనియర్ నాయకులు అప్పారావు, సొల్లపురం బాబు, గ్యాస్ గోవిందు, ఐటీడీపీ అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించుదాం.. ప్రాణాలను కాపాడుకుందాం..!

విశాలాంధ-జేఎన్టీయూఏ: హెల్మెట్, సీటు బెల్ట్ ధరించుదాం.. ప్రాణాలు కాపాడుకుందామని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ .వి సత్య నారాయణ పేర్కొన్నారు. గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హెల్మెట్,సీటు బెల్ట్ ధరించడంపై డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన తీవ్రమైన గాయల, మరణాల నుంచి రక్షణ ఇస్తుందని, కొద్దిపాటి నిర్లక్ష్యంతో ప్రాణాలు పోగొట్టుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కారులో ప్రయాణించేటప్పుడు అయితే సీటు బెల్ట్, మోటారు వెహికల్ లో ప్రయాణించేటప్పుడు అయితే హెల్మెట్ పెట్టుకోవాలని ఇవి ధరించడం వలన తలకు బలమైన గాయాలు తగిలే అవకాశాలు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.అంకారావు మొగిలి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణకాంతి, ఆచార్య ఎ.ఆనందరావు, ఆచార్య టి. బాల నరసయ్య, ఆచార్య ఓం ప్రకాష్, డాక్టర్ కే.ఎఫ్. భారతి , డాక్టర్ జి. మమత , డాక్టర్ కళ్యాణి రాధ, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శారద, డాక్టర్ శ్రీధర్, అజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత ఆశయాలతో జీవించిన వ్యక్తి ఎం.వి.రమణ-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : మనిషి జీవించి ఉండగా ప్రజల కోసం పనిచేయడమే కాకుండా ఉన్నతమైన ఆశయాలతో తాను మరణించిన తర్వాత పరోక్షంగా సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచనతో చివరి కోరికగా తాను మరణించిన తర్వాత తన పార్థివదేహాన్ని మెడికల్ కళాశాలకు అందించాలని ఆయన ఆశయం చాలా గొప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఎం.వి.రమణ పార్థివ దేహాన్ని పార్టీ కార్యాలయం నుంచి సీపీఐ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చేరుకొని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి మరణించేంతవరకు పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి ప్రజల కోసం సేవ చేసిన వ్యక్తి అన్నారు. ఆయన అక్షయ, సిద్ధాంతాలను ముందుకు తీసుకొని పోయే విధంగా పనిచేయాలని కార్యకర్తలకు రామకృష్ణ పిలుపు నిచ్చారు.తండ్రి కోరికను గౌరవించి ఎంవిరమణ పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందజేసిన ఆయన కుమారుడు వేణుగోపాల్, కోడలు సునీతల మనోధైర్యాన్ని అభినందిస్తున్నానన్నారు.మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు మెడికల్ కళాశాల విద్యార్థులకు ఉపయోగపడేలా ఎంవిరమణ పార్థివదేహాన్ని అందించిన రమణ కుటుంబ సభ్యులలకు, సీపీఐ నాయకులకు డాక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ కామ్రేడ్ రమణ విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు పార్టీ ఆశయాలు అనుసరిస్తూ సమాజ సేవకు తన జీతాన్ని అంకితము చేశారన్నారు. రాష్ట్ర సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను రమణ బతికి నంత వరకు పాటించడమే కాకుండా విలువలతో కూడిన వాటిని కార్యకర్తలకు బోధించు వారని రమణ గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పార్టీ సేవలందించారని రామచంద్రయ్య కొనియాడారు. సీపీఐ రాష్ట్ర వర్గ సభ్యులు కె. రామాంజనేయులు,అనంతపురం,సత్యసాయి జిల్లాల కార్యదర్శులు సి.జాఫర్, ఎం.వేమన్న యాదవ్, సీపీఎం రాష్ట్ర నాయకులు జి. ఓబులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానందలు మాట్లాడారు, రమణ అంతిమ యాత్రలో కర్నూలు జిల్లా సిపిఐ నాయకులు భీమలింగప్ప, నద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగా నాయుడు, నాయకులు నబీరసూలు, రాధాకృష్ణ, కడప జిల్లా సీపీఐ కార్యదర్శి గాలి చంద్రా, కడప సీపీఐ నాయకులు రామయ్య, నాగసుబ్బారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, అనంతపురం జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, మల్లికార్జున జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి. సంజీవప్ప, జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, సి.లింగమయ్య, టి. రంగయ్య,ఎన్.శ్రీరాములు, బి.గోవింద్, పి.రామకృష్ణ, గుంతపల్లి గోపాల్, బి.కేశవరెడ్డి,టి.కత్తి నారాయణస్వామి, వీరభద్రయ్యస్వామి, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్‌గౌడు, నాయకులు వి.కె.కృష్ణుడు, ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శి ఆనంద్, సంతోష్, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ, మహిళా సమాఖ్య నాయకురాలు ఆర్.అమీనా, వరలక్ష్మీ,పద్మావతి, పార్వతీ ప్రసాదు, రాజీవ్ కాలనీ సర్పంచ్ డి.ఆశాబీ, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వి.కె.రంగారెడ్డి, పతకమూరి నాగరాజు, ఎం.ఖామరబేగం, లెక్చరర్ చెన్నకేశవులు, శ్రీనివాసులు, ఓబుళేసు, సింగర్ లెనిన్‌బాబు, అంకన్న , గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాప్తాడు ,శింగనమల,గుత్తి నియోజకవర్గాల నుండి సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైనారు.

కామ్రేడ్ ఎం.వి రమణ కు నివాళులర్పించనవారిలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, మేయర్ వసీం అహ్మద్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎ.పి. లైటింగ్ కుళ్లాయప్ప, చంద్రశేఖర్, అబ్దుల్ రసూల్, మాజీ సీపీఐ నాయకులు దస్తగిరి, బి.శంకర్, బి.రుషేంద్రబాబు, శకుంతలమ్మ, వై.సూర్య నారాయణరెడ్డి, నీలూరులక్ష్మయ్య, నరసింహులు, జర్నలిస్టునాయకులు టి.రామాంజినేయులు, రేపటి రామాంజినేయులు, కూడేరు రవిచంద్ర, కె.పి కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు సాకేహరి, శింగనమల బిజెపి నాయకులు రవిరాజ్, దళిత నాయకులు దాసరి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎం.వి రమణ భౌతిక కాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

అనంతపురం జిల్లాలో ఒక కమ్యూనిస్టు దిగ్గజం నేలకొరిగిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీపీఐ సీనియర్ నాయకుడు ఎం.వి రమణ మృతి విషయం తెలుసుకొని ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యక్తిగత కారణాలు నేపథ్యంలో హైదరాబాదులో ఉన్న ఆయన ఫోన్ ద్వారా రమణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ రమణ అంతిమయాత్రలో పాల్గొనాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. జిల్లా సీపీఐ కార్యాలయంలో ఎం.వి రమణ భౌతిక కాయానికి టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు ఇతర టిడిపి నాయకులు నివాళులర్పించారు.

రమణ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పరిటాల శ్రీరామ్

కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నాయకులు మాలపాటి వెంకట రమణ మృతి అనంతపురం జిల్లాకు తీరని లోటని ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. 82 సంవత్సరాల వయసులో ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే పరిటాల శ్రీరామ్ రామ్ నగర్‌లోని ఎంవి రమణ ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అక్కడున్న కమ్యూనిస్టు నాయకులు అందరితో కలసి రమణ చేసిన పోరాటాల గురించి స్మరించుకున్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో పేదల పక్షాన అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు రమణ గారు అని అన్నారు. విద్యార్థి దశ నుంచి ఏఐఎస్ఎఫ్ లో అనేక పోరాటాలు చేశారని.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. పేదల పక్షాన, రైతుల పక్షాన జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించి ఎన్నో ఫలితాలు సాధించారన్నారు. అలాంటి సీనియర్ కమ్యూనిస్టు నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు.

కామ్రేడ్ ఎం.వి.రమణ అంతిమయాత్రలో

ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు సీపీఐ అనంతపురం జిల్లా సీనియర్ నాయకులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమామహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, నగర నాయకులు సమీర్, నాని, కార్తీక్, యశ్వంత్, పవన్, ఉమేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

విశాలాంధ్ర-ఉరవకొండ :మండలంలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర తెలిపారు. గురువారం ఆయన మండలంలో చిన్న ముష్టూరు, నిమ్మగల్లు రేణుమాకులపల్లి గ్రామాల్లో కంది, వేరుశనగ పొలాలను పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిబ్బంది అక్షిత, వన్నప్ప, గంగాధర్, రామ్మూర్తి మరియు రైతులు పాల్గొన్నారు.

పంట తెగుళ్ల నివారణకు పిచికారీ : ఏడీఏ రవికుమార్

విశాలాంధ్ర-రాప్తాడు : ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశెనగ, కంది, ఆముదం పంటలలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏడీఏ రవికుమార్ సూచించారు. గురువారం గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు యోగనంద పొలంలో వేరుశనగ పంటలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందే విధానంపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు పంట తెగుళ్ల నివారణకు మంకోజాబ్ పిచికారి, తగిన మోతాదులో పురుగు ముందులు వినియోగించాలన్నారు. అదేవిధంగా పంట వేసిన ప్రతి రైతు రైతు సేవా కేంద్రం సిబ్బంది తో ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు వల్ల ప్రభుత్వ పథకాలు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏట బీఆర్ శేఖర్ రెడ్డి, గొల్లపల్లి, మరూరు, చెర్లోపల్లి ఎంపీఈఓ రాజు, వీహెచ్ఏలు బాషా, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా సజావుగా స్కూల్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-పెనుకొండ: మండలం గురువారం పాఠశాల ఎస్ఎంసి ఎన్నికలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం మండల వ్యాప్తంగా ప్రైమరీ-34, ఎంపీయుపి-6, ఉన్నత పాఠ శాల-9 ఉన్నాయి. అన్నింటికీ సజావుగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు సజావుగా నిర్వహించారని మండల విద్యాధికారులు చంద్రశేఖర్, సుధాకర్, తెలిపారు. స్కూల్ కమిటీ కి రెండేళ్ల పాటు పదవి కాలం ఉంటుందని, వీరు స్కూల్లలో ప్రగతిని పర్యవేక్షణ ఉంటుందని, అలాగే ప్రతి తరగతికి ముగ్గురును ఎన్నుకోవాల్సి వస్తుందని, అన్ని కులాల వారికి సమ ప్రాధాన్యతతో కమిటీ ఏర్పాటు చేసుకోవాల్సిన ఉంటుందని, ప్రభుత్వం యొక్క సూచనల మేరకు ఎన్నికలు నిర్వహించామని మండల విద్యాధికారులు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 09, ఆగస్టు 2024

ఎమ్మెల్యే మాట బేఖాతార్..! చిరు వ్యాపారులకు గుదిబండలా దళారీలు

సమస్యను పరిష్కరించకపోతే రోడ్లను దిగ్బంధంచేస్తాం... సీపీఐ కార్యదర్శి ఆర్.జి.పవిత్ర

విశాలాంధ్ర-మడకశిర: రెక్కాడితే గాని డొక్కాడదు అనే నానుడికి సరిగ్గా అద్దం పడతాయి చిరు వ్యాపారుల బ్రతుకులు, వారి రోజువారి సంపాదన రూ.300ల లోపే. ఈ మొత్తంతోనే చిరు వ్యాపారులు ఇంటిని,స్కూల్ ఫీజులు,వైద్య ఖర్చులు, పండుగలు మొదలైనవన్నీ కొద్ది ఆదాయంతోనే జీవనం సాగించాలి, అయితే గత కొంతకాలంగా ఈచిరు వ్యాపారుల పాలిట దళారీలు పడగ విప్పడంతో దిక్కు తోచని స్థితిలో కొట్టి మిట్టాడుతున్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి తీసుకెళ్లగా దళారీలు మడకశిర మార్కెట్లో వ్యాపారం చేయరాదని హుకుం జారీ చేసి పేదల పక్షాన నిలబడ్డారు. అయితే సదరు దళారీలు ఎమ్మెల్యే మాటను కూడా భేఖాతార్ చేస్తూ మార్కెట్లో దర్జాగా చిరు వ్యాపారుల పొట్టకొట్టేలా వ్యాపారం చేస్తున్నారు. మమ్మల్ని వ్యాపారం చేయవద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని వితండవాదాన్ని సైతం వినిపిస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం సీపీఐ కార్యదర్శి ఆర్ జి పవిత్రకు విషయం తెలపగా వెంటనే అక్కడికి చేరుకొని దళారీలతో వాగ్వాదానికి దిగి చిరు వ్యాపారులతో కలిసి ప్రధాన రహదారిని నిర్బంధించారు.ఈ సందర్భంగా పవిత్ర మాట్లాడుతూ దళారీలు చిరు వ్యాపారస్తులకు సరుకును అమ్మితే వాటిని అమ్మగా వచ్చే అరకొర లాభాలతో వందల కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా జీవితాలను నెట్టుకొస్తున్నారని అయితే నేరుగా దళారీలే చిరు వ్యాపారస్తుల కంటే తక్కువ ధరకు పూలను,కాయగూరలను అమ్మితే చిరు వ్యాపారస్తులు ఎలా బ్రతకాలో చెప్పాలని దళారీలను నిలదీశారు.గతంలో దళారీలు చిరు వ్యాపారస్తులకు సరుకును అమ్మి వెళ్లిపోయేవారని అయితే దానికి విరుద్ధంగా ఇప్పుడు దళారీలే స్వయంగా వ్యాపారాలు చేస్తుండడంతో చిరు వ్యాపారస్తులు వ్యాపారాలు లేక పూట గడవక ఆత్మహత్యలు చేసుకుంటారని పవిత్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇన్ని రోజులు గడుస్తున్న పేదల ఆకలి కేకలు అధికారులకు వినపడక పోవడం దారుణమన్నారు.దీనిని వెంటనే స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించకపోతే చాలామంది పేద కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు.సమాచారం అందుకున్న స్థానిక సీఐ మనోహర్ అక్కడికి చేరుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో చిరు వ్యాపారులు శాంతించారు.మళ్లీ ఇదే పునరావృతమైతే రహదాలను నిర్బంధం చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.

కామ్రేడ్ ఎంవి రమణకు సంతాపం తెలియచేస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-నల్లమాడ: అనంతపురం జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు మాలపాటి వెంకట రమణ(ఎంవిరమణ) అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూమృతి చెందారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో సంతాపం తెలియజేశారు. తొలుత కామ్రేడ్ రమణ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవి రమణ విద్యార్థి దశ నుంచే ఏఐఎస్ఫ్‌లో చురుకుగా పనిచేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రులహక్కు ఉద్యనికి కన్వీనర్‌గా నాయకత్వం వహించారు.అనంతరం సీపీఐ అగ్ర నాయకులు స్వర్గీయ నీలం రాజ శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తాలూకా పార్టీ కార్యదర్శిగా పని చేసినట్లు తెలిపారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు.. జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర సమితి సభ్యులుగా, కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ప్రస్తుతం రాష్ట్రసమితి ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నారు. ఈయన సేవలు మరువలేవన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి, గంగాధర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదును రైతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఖరీఫ్‌లో పంట సాగు చేసిన రైతులు పంట నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి నటరాజు తెలిపారు. మండల వ్యాప్తంగా ఈక్రాప్ నమోదు సిబ్బంది మండల వ్యాప్తంగా నిర్వహించారు. కోడపగానిపల్లి వద్ద రైతుల పొలాల్లో ఈక్రాప్‌నమోదు చేస్తుండగా వాటిని ఆయన పరిశీలించారు. ఈపంట నమోదును చేసుకుంటేనే ప్రభుత్వము నుండి అందే బీమా ఇన్పుట్ సబ్సిడీ 0 వడ్డీ ఇలాంటివి వర్తిస్తాయన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,రైతులు తప్పనిసరిగా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రెడ్డప్ప, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కియాఫ్యాక్టరీ ఎదురుగా జాతీయ రహదారి 44 పై గురువారం రోడ్డు ప్రమాదంలో లక్ష్మీనారాయణ(35) అనే వ్యక్తి మృతి చెందాడు. ఇతను ధర్మవరంలోని ఎర్రగుంట్ల గ్రామంలో నివాసముంటున్నట్లు, ఇతను హెచ్.పీ గ్యాస్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఇతను పనిమీద పెనుకొండకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం సంభవించింది. వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇతనికి భార్య లక్ష్మీనారాయణమ్మ, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నట్లు తెలిసింది. ఈ సంఘటనపై కియా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యత్వం నమోదు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యత్వం నమోదు ప్రక్రియ నామోద ప్రక్రియ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ సహాయ అధ్యక్షుడు గోవిందప్ప ఆధ్వర్యంలో మెడికల్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ సర్వేయర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల తెలుసుకొని పరిష్కరించే మార్గాలను చర్చించామన్నారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యత్వం 55 మంది నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీబిడబ్ల్యు ఎస్‌జిఏ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు డి.శివ రాజ్, తాలూకా అధ్యక్షుడు భూతేగౌడ, కార్యదర్శి రాంప్రసాద్,మడకశిర తాలూకా ఉపాధ్యక్షులు త్యాగరాజు స్వామి, ఈఓఆర్డి నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

కమిటీ చైర్మన్ గరుగు మల్లికార్జున

విశాలాంధ్ర-ధర్మవరం: పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల చదువులకు తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని గరుగు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్గా గరుగు మల్లికార్జున ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానంతరం కమిటీ ఏకగ్రీవ ఎంపికలో చైర్మన్గా మల్లికార్జున వైస్ చైర్మన్గా మంజుల తోపాటు మరో 27 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపికైన గరుగు మల్లికార్జున ను ధర్మవరం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ హరీష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జింక చంద్రశేఖర్ ,సాకే ఓబులేష్, బిల్లే శీన, ఉపాధ్యాయుడు పెద్దారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ వెంకటరమణ మృతి పార్టీకి తీరని లోటు..జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: కామ్రేడ్ వెంకట రమణ మృతి పార్టీకి తీరని లోటు అని, ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి జింక చలపతి, ధర్మవరం సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, సహాయ కార్యదర్శి వై. రమణ తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం కి వెళ్లి పార్థివ దేహము వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి జింక చలపతి మాట్లాడుతూ వెంకటరమణ సిపిఐ పార్టీకి చేసిన సేవలను మరువలేనివని, వీరిని అందరూ స్ఫూర్తిగా తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పేదల పక్షాన అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు వెంకటరమణ అని వారు కొనియాడారు. విద్యార్థి దశ నుంచి ఏఐఎస్ఎఫ్ లో అనేక పోరాటాలు చేశారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సమస్యలను ఎన్నింటికో పరిష్కారాలను చూపి ప్రజల హృదయాలలో గూడుకట్టుకున్న మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సిపిఐ నాయకులు, అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఎం.వి.రమణ పోరాటం ఎప్పటికీ మరువలేనిది

మా కుటుంబానికి ఆయనతో ఎంతో వ్యక్తిగత అనుబంధం ఉంది
విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు
ఎం.వి.రమణ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం:కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నాయకులు మాల పాటి వెంకట రమణ మృతి అనంతపురం జిల్లాకు తీరని లోటు అని ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. 82 ఏళ్ల వయసులో ఆయన అనారోగ్య విషయం తెలుసుకున్న అనంతపురంలోని రామ్‌నగర్‌లోని ఎంవి రమణ ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అక్కడున్న కమ్యూనిస్టు నాయకులు అందరితో కలసి...రమణ చేసిన పోరాటాల గురించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనంతజిల్లాలో పేదల పక్షాన అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు రమణ అన్నారు. విద్యార్థి దశ నుంచి ఏఐఎస్ఎఫ్‌లో అనేక పోరాటాలు చేశారని.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు.పేదల పక్షాన, రైతుల పక్షాన జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించి ఎన్నో ఫలితాలు సాధించారన్నారు. అలాంటి సీనియర్ కమ్యూనిస్టు నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు. వ్యక్తిగతంగా ఆయనతో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. మా తాత పరిటాల శ్రీరామ్, నాన్న పరిటాల రవీంద్రతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవని గుర్తు చేసుకున్నారు. అనంతరం మృతి పట్ల ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యతోనే భవిష్యత్తు

విశాలాంధ్ర-ధర్మవరం: క్రమశిక్షణతో కూడినవిద్య మంచి భవిష్యత్తుకు బాట వేస్తుం దని తొగట వీర క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు బండారు ఆదినారాయణ, కార్యదర్శి శంకరయుగంధర్ తెలిపారు.ఈసందర్భంగా పట్టణంలోని తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో ప్రభుత్వ పాఠశాలల్లో పది తరగతిలో 540 మార్కులకు పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ లోకేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్య లభిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులతే చక్కటి బోధన ఉంటుందని తెలిపారు. నిత్య విద్యార్థిగా చదువుపైనా చక్కటి ధ్యాస పెట్టినప్పుడు మంచిమార్కులు వచ్చే అవకాశం ఉందన్నారు. మంచి మార్కులే తల్లి దండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని తెలిపారు. చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాదని, చదువుకోవాలన్న తపన, ఆకాంక్ష, శ్రద్ధ, పట్టుదల ఉన్నప్పుడు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలిపారు.

రూ.11 లక్షలు నగదు, రెండు కేజీల వెండి స్వాధీనం

విశాలాంధ్ర-కదిరి: కదిరిలో పట్ట పగలే గుర్తు తెలియని వ్యక్తులు రూ.11 లక్షలు నగదు, 2 కేజీలు వెండి చోరీ జరిగిన రెండు రోజులకే రికవరీ చేసిన పోలీసులను ఎస్పీ రత్న అభినందించారు. గురువారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో యామిని మెడికల్ షాప్ యజమాని మధుసూదన్ షాప్‌లో పని చేస్తున్న షేక్ హైదర్ వలి,(28) షేక్ అల్తాఫ్ (38)కార్పెంటర్, కేదారి మహేష్ (29),ఖాజా పీర్ (53)లను మదనపల్లి రోడ్డులోని స్నేహ ఫంక్షన్ హాల్ వద్ద నలుగురిని అరెస్ట్ చేసి రూ. 11లక్షలు, 2 కేజీల వెండి స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు.డీఎస్పీ శ్రీలత,పట్టణ సీఐ పుల్లయ్య, ఎస్సై బాబ్జాన్, కానిస్టేబుల్ విక్టర్, రామాంజనేయులు,హరినాథ్ రెడ్డి, నాగరాజులను అభినందించారు. మంగళవారం స్థానిక బైపాస్ రోడ్డులో యామిని మెడికల్ స్టోర్ యజమాని యజమాని మధుసూదన్ వివరాల మేరకు తను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

నూతన క్రిమినల్ చట్టాలు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కొత్త క్రిమినల్ చట్టాలను నిలుపుదల చేయాలని ఏపీఅసెంబ్లీలో ఈ చట్టంపై తీర్మానం చేయాలని ఆలిండియా లాయర్స్ యూ నియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇడప బత్తిని ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీవోకి లాయర్లతో కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తచట్టాలపై న్యాయవాదులు ప్రజలు చర్చలు జరపాలని, కోర్టుల్లో ఖాళీ ఉన్న న్యాయమూర్తులు, ఉద్యోగుల భర్తీ చేయా లని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 01జూలై 2024 తేదీ నుంచి కొత్త క్రిమినల్ చట్టాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని, పూర్వం ఉన్న ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ-1860) చట్టం,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి1895) చట్టం,భారతీయ సాక్షాదారాల చట్టం (ఇండియన్ ఎవిడెన్స్ యా క్ట్ 1872) చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ 2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత (బి ఎన్ఎస్ఎస్ 2023), భారతీయ సాక్ష అదినియం (బిఎస్ఏ 2023) చట్టాల ను ప్రవేశపెట్టిందని తెలిపారు. వీటిని న్యాయవాదులు,ప్రజల్లోగాని, మేధావులు, పార్లమెంట్లో ఎలాంటి చర్చలు జరుపలేదన్నారు. పార్లమెంటు బిల్లు ను ఆమోదించేటప్పుడు ప్రతిపక్షాలకు చెందిన 146మంది పార్లమెంట్ మెం బర్లను సస్పెండ్ చేసి, కేంద్రం ఈ చట్టాలు ఆమోదించిందన్నారు.ఇవి పౌర హక్కులు, వ్యక్తి స్వేచ్ఛకు రక్షణ లేని చట్టాలన్నారు. ఈచట్టాల్లో జ్యుడీషియల్ అధికారం తగ్గించి, ఎగ్జిక్యూటివ్, పోలీసులకు ఎక్కువ అధికారాలు ఇవ్వడం జరిగిందన్నారు.రాజద్రోహం పోయి, దేశద్రోహం నేరంగా తీసుకుని వచ్చిం దని,రిమాండ్ కాలం 15 రోజులు లోపల పోలీస్ కస్టడీకి అడిగే విధానాన్ని 60 నుంచి 90 రోజులకు పెంచడం జరిగిందన్నారు.అరెస్టు సమయంలో బేడీలు వేసే విధానాన్ని కొత్త చట్టంలో రూపొందించా రణి, సాక్ష్యాలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వినియోగించుకునే అవకాశాలు కల్పించారని తెలి పారు.ప్రజలకు స్వేచ్ఛగా, స్వతంత్రులుగా,వాక్ స్వాతంత్ర్యం, సమావేశం అయ్యే హక్కు,సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు,నిరసన ప్రదర్శన చేసుకునే హక్కు కొత్త చట్టాలు హరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహమూర్తి,మోహన్, ప్రసాద్,పెద్దన్న ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

12 నుండి ఇంటి పన్నులు క్రమబద్ధీకరణ వారోత్సవాలు

హాజరు కానున్న ఎమ్మెల్యే సతీమణి వసుంధరదేవి

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలో ఇప్పటివరకు ఇంటి పన్నులుపొందని వారి సౌలభ్యం కొరకు ఇంటి పన్నుల క్రమబద్ధీకరణ వారోత్సవాల్ని నిర్వహిస్తున్నట్లు నియోజక వర్గ సమన్వయ కర్త శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు. స్థానిక 38 వార్డులోని ఇంటియజమానులు ఇప్పటివరకు ఇంటిపన్నులు వేయించుకొని, వారుఇంటి పన్నులు వేయాలని అధికారులు చుట్టూ తిరిగినప్పటికీ ఇంటి పన్ను విధింపు జరలేదన్నారు. వారు ఈ అవకాశాన్ని విధిగా వినియోగించుకోవాలని పేర్కొనుకున్నారు. ఈనెల 12 నుండి 19 వరకు ఇంటి పన్నులు క్రమబద్ధీకరణ వారోత్సవాలు మునిసిపల్ కార్యాలయం నందు ఉదయం 10 నుంచి సాయంకాలం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ప్రారంభిస్తారని కౌన్సిలర్ డి.ఈ. రమేష్, తదితరులు తెలిపారు.

నేడు గోరంట్లలో మంత్రి సవిత పర్యటన

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత గోరంట్ల మండలంలో పర్యటిస్తున్నట్లు మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు గౌనివారిపల్లిలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం (నూతన రేషన్‌షాప్‌ను) ప్రారంభిస్తారన్నారు. 11గంటలకు గోరంట్లలో ఆంజనేయస్వామి,శివాలయం కాలనీ కాలనీల్లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తారని తెలిపారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా గోరంట్ల మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, అభిమానులు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని పార్టీ శ్రేణులు తెలిపాయి.

నాగబాబును కలిసిన మండల కన్వీనర్

విశాలాంధ్ర-కొత్తచెరువు: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబును, మంగళగిరిలోని ఆపార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసినట్టు జనసేన పార్టీ మండల కన్వీనర్ పూల శివ ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆపార్టీ గురించి ఆయన అడిగి తెలుసుకున్నారన్నారు.ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పల్లె సింధూర గెలుపునకు కృషి చేశామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియపై ఆరా తీసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

సమాచార హక్కు చట్టం పుస్తకాలు విడుదల

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో అదనపు సూపరింటెండెంట్ అధికారి విష్ణు చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం పుస్తకాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సంస్థ ఏపీ రాష్ట్ర కన్వీనర్ హబీబుర్ రహిమాన్, జిల్లా ఉపాధ్యక్షులు సునీల్, ధర్మవరం అధ్యక్షులు వేటూరి చిన్న పోతులయ్య, కార్యదర్శి దిగివెంటి లింగమయ్య ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ విష్ణు మాట్లాడుతూ సమాచార హక్కుచట్టంతో ప్రతిఒక్కరికి తగిన న్యాయం జరుగుతుందని, ఈచట్టంపై ప్రజలందరూ కూడా చక్కటి అవగాహన చేసుకున్న ప్పుడే సమాచార హక్కుకు పూర్తి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన జి.నటరాజ



విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం తహసీల్దారుగా జి.నటరాజ పదవి బాధ్యతలను స్వీకరించారు.నటరాజ కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల తహసీల్దారుగా ఉంటూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ధర్మవరం తహసీల్దారుగా బదిలీ అయ్యారు. ఈసందర్భంగా తహసీల్దారు నటరాజ మాట్లాడుతూ మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యాలయ అధికారులతో సిబ్బందితో సమన్వయంగా ఉంటూ వారి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బంది నటరాజుకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిఎస్డిటి ఈశ్వరయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరిగిన విద్యా కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని 101 పాఠశాలలో 100 పాఠశాలలు కు విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి గోపాల్ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల రేగాటిపల్లిలో కోరం లేకపోవడంతో విద్యాకమిటీ ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికైన కమిటీ చేత ప్రతిజ్ఞ కూడా చేయించినట్లు వారు తెలిపారు.ఎన్నికైన కమిటీ వారు పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించటలో తగిన సహాయ, సహకారాలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు.

కళగేరిలో నూతన రేషన్ షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-గోరంట్ల: మల్లాపల్లి పంచాయతీ కలిగిరిలో నూతన రేషన్ షాప్ డీలర్‌గా చెన్నారెడ్డికి ప్రభుత్వ చౌక దుకాణం కేటాయించడంతో గురువారం ప్రత్యేక పూజలు నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి మంత్రి సవిత ఆదేశాల మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ అందుబాటులో ఉంటూ ప్రతిఒక్కరికి రేషన్ సరుకులను ఎలాంటి అక్రమాలు లేకుండా అందించడం జరుగుతుందని తెలిపారు. టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, కలగేరి గంగిరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, వెంకట రంగారెడ్డి, మల్లాపల్లి చెట్ల మహమ్మద్, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, మండలపల్లి కన్నారెడ్డి,ఆర్ గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదుపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు సేవ కేంద్రంలో ఎంపీఈఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ మాట్లాడుతూ వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అలాగే ఎంపీఈవోలకు ఈ పంట నమోదు కార్యక్రమం పై శిక్షణ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలోని రైతులు ఖరీఫ్ 2024 సీజన్‌లో పంటవేసిన ప్రతి ఒక్క రైతు కూడా రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు మరియు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, రైతు సేవాకేంద్రం అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎంపీఈవో లు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని పూల కుంట రైతు సేవా కేంద్రం నందుగురువారం పూలకుంట సర్పంచ్ మంజునాథ్ ఆధ్వర్యంలో, మండలంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి, రైతులకు ఈపంట నమోదు మీద అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజునాథ్, మండల వ్యవసాయ అధికారి ఆర్. సురేంద్ర నాయక్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పథకాలను రైతు సేవా కేంద్రం నోటీస్ బోర్డ్ యందు ఏర్పాటు చేయాలని, ఈపంట నమోదు చేసుకున్న రైతు లకు మాత్రమే పంట నష్టపరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ, పంటల కొనుగోలు మొదలగు పథకాలు వస్తాయని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటల సాగు మీద, మొక్కజొన్నలో కత్తెర పురుగు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేశారు. ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉద్యానశాఖాధికారి మహేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కోరం లేక మైదుగోళం స్కూలు ఎన్నిక వాయిదా..!

విశాలాంధ్ర-లేపాక్షి: మండల వ్యాప్తంగా ఉన్న 58 ప్రభుత్వ పాఠశాలలకు గానూ 57, పాఠశాలల్లో గురువారం ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు జరిగాయి. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాలలో కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయి. పూలే గురుకుల పాఠశాల చైర్మన్‌గా కొండూరుకు చెందిన షఫీ ఉల్లా, ఓరియంటల్ పాఠశాల చైర్మన్గా బి. సోము, వివేకనంద జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్‌గా శంకరప్ప, కస్తూరిబా గాంధీ పాఠశాల రవి, చోళ సముద్రం చైర్మన్గా చెన్న కృష్ణ, పులమతి పాఠశాల నరసింహమూర్తి, సిరివరం పాఠశాల నరసింహమూర్తి, కొండూరు పాఠశాల నాగరాజు, కల్లూరు పాఠశాల సురేష్ బాబు, ఉర్దూ పాఠశాల జహీరుల్లా ఖాన్ వీరికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. గురువారం జర్నలిస్టులు కలెక్టర్ లో కలసి తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య గతంలో అమలు చేశారని ప్రస్తుతం ఆ సౌకర్యం కల్పించాలని కోరారు. పుట్టపర్తి లో ప్రెస్ క్లబ్ లేకపోవడం తో జర్నలిస్టులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనువైన చోట స్థలం కేటాయిస్తే దాతలు సహకారంతో ప్రభుత్వ నిధులతో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేసుకుంటామని కోరారు. అలాగే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సమాజ హితవు కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల యూనియన్ నాయకులు పుల్లయ్య, శ్రీనివాసులు, శంకర్, కేశవ, బసప్ప, మురళి, వెంకటేష్, రామాంజనేయులు, సాయికుమార్, నాగరాజు, రవిశంకర్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 09, ఆగస్టు 2024

కల్తీ ఫుడ్‌పై కంట్రోల్ ఏది..! అటు వైపు చూడని అధికారులు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : కల్తీ ఆహార పదార్థాలు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ఎంత కాలంలోగా వినియోగించాలనే వాటిని ముద్రించకుండానే విక్రయిస్తున్నారు. అనంత నగరంలో ఆహార పదార్థాలు కల్తీ జరుగుతున్నాయి రోడ్డు ప్రక్కన వేడివేడిగా వేస్తున్న చికెన్ పకోడీలు నోరూరిస్తుంటే మరో ప్రక్క గుమగుమలాడే బిరియాని తినాలని మనసు లాగేస్తుంది. పకోడీలు బజ్జీలు ఇలా ఒకటేమిటి చాలానే ఉండగా వీటికి తోడు నూడిల్స్ పానీపూరి వంటి తినుబండారాలు అమ్మకాలు నగరంలో జోరుగా సాగుతున్నాయి ఈ గుమ గుమల వెనుక నాసిరకం మసాలాలు రంగులు ఉంటాయి వీటిని చూడగానే తినాలనిపించేలా ..తినగానే ఆహారం ఆహా ఏమి రుచి అనిపించేలా హానికర పదార్థాలు వాడుతున్నారు. దీంతో అవి తిన్న వాళ్ళు అనారోగ్యం పాలవుతున్నారు. ఒక్కసారి వాడిన వంటలు నూనెలను మళ్ళీ మళ్ళీ వినియోగించడం అపరిశుభ్రత నిలువ చేసిన మాంసాహార మాంసాహార వినియోగంతో క్యాన్సర్ బారిన పడుతున్నారని వారి సంఖ్య రోజురోజుకీ

పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తుంది నగరంలో వీధి వీధిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలిసిన వాటి ఆహార ప్రమాణాలు ఇతర పర్యవేక్షణలో మాత్రం అధికారులు ఇంకా నిర్లిప్తంగానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో అనంత నగర జనాభా వేగంగా పెరుగుతుంది దీనికి దీంతో నగరంలో అనేకమంది చిరుతిళ్ల రోడ్డు ప్రక్కన హెూటల్లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు తిండికి ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల విద్యార్థులు ఉద్యోగుల తో పాటు సామాన్యులు సైతం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నూడిల్స్, ఫ్రైడ్ రైస్ పకోడీలు బిర్యానిల కొనుగోలు చేస్తున్నారు. నగరంలో చిన్న పెద్ద భోజన టిఫిన్ మెస్ హెూటల్స్ పాటు బండ్ల దుకాణాలు మిఠాయి దుకాణాలు మొత్తం కలిసి సుమారు వేల సంఖ్యలో ఉంటాయి. హెూటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బజ్జీ దుకాణాలు పానీ పూరీలు బండ్ల లో వాడే మసాలాలు హానికర రంగులు ఉంటాయని నూనెలు ఇతర రసాయనాలు నాసిరకం వాటిని ఉపయోగిస్తున్నారు వంట నూనె రెండు ధపాల కంటే ఎక్కువ వినియోగిస్తే విష తుల్యమై క్యాన్సర్ కారకమైన వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు .వీటిపై ఎప్పటికప్పుడు ఆ శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్ల ఈ దందాకు తెరపడడం లేదు. నిబంధనల ప్రకారం హెూటల్లో తోపుడు బండ్లపై అధికారులు సోదాలు నిర్వహించి శాంపుల్స్ సేకరించి పరీక్షలకు పంపుతున్న ప్రకటిస్తున్న అధికారులు ఆ తర్వాత వచ్చే నివేదికలో ఏముందన్న విషయాన్ని మాత్రం వెల్లడించకపోవడం విశేషం. ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షించేందుకు ఆహార నాణ్యత, ప్రమాణాల చట్టం 2006ను అనుసరించి ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నియంత్రణ సంస్థను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎలాంటి ప్యాకేజీ ఆహార పదార్థాలను ఉత్పత్తి, మార్కెటింగ్ చేయాలన్నా సంస్థ నుంచి లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఆహార తయారీదారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు లేకుండానే తయారు చేసి విక్రయిస్తున్నారు. వంట నూనెలు నియంత్రణ చట్టం 1947, నిత్యావసర సరుకుల చట్టం 1955, ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం 1992, తదితర చట్టాలు ఉన్నప్పటికీ కల్తీలను అరికట్టలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని కల్తీ ఆహారం నియంత్రించాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

సజావుగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-మడకశిర : స్థానిక పట్టణంలోని ఆదిరెడ్డిపాళ్యం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గత కమిటీని రద్దు చేసి నూతన కమిటీని పాఠశాల యాజమాన్య కమిటీని ఎన్నికల ప్రక్రియల ద్వారా ఎన్నుకోవాలన్న సూచనల మేరకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హేమలత, అధ్యక్షతన పాఠశాల యాజ మాన్య కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల తల్లిదండ్రుల సమక్షంలోఎస్.ఎం.సి కమిటీ చైర్మన్ గా నలినాక్షి, వైస్ చైర్మన్‌గా ఎం.కె అలివేలమ్మలను తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం యాజమాన్య కమిటీ ఎన్నికలు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌వలి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలితమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ వలీ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హరి ప్రసాద్ రెడ్డి, ముబారక్, ఇర్ఫాన్ కౌసర్, పద్మనాభరెడ్డి, సురేష్, సతీష్ కుమారి, లక్ష్మీబాయి, అమరావతి, మంజుల, రత్నబాయి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గౌనిపల్లి స్కూల్ కమిటీ చైర్మన్‌గా రాజేష్ ఎంపిక

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: గౌనిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో చైర్మన్ గా మావిడి రాజేష్, వైస్ చైర్మన్‌గా సుశీలమ్మలను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిక తర్వాత స్కూల్లోని సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్‌లను కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా42 ప్రభుత్వ

పాఠశాలలకు విద్యా కమిటీ ఎన్నికలను గురువారం ఆయా పాఠశాల హెచ్ఎం లు తల్లిదండ్రులతో సమావేశమయ్యి ఎన్నికలు నిర్వహించారు. ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 35 ప్రాథమిక , ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు, చైర్మన్లు, వైస్ చైర్మన్ లను, మరియు కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు. మండల వ్యాప్తంగా 530 మంది ఎస్ఎంసి కమిటీ సభ్యులు ఎన్నుకోగా వీరు చైర్మన్ వైస్, చైర్మన్ లను ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా పీనరీ సమావేశాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులో ఈనెల 9,10 వ తేదీల్లో శ్రీసత్యసాయి జిల్లా ఆరో పీనరీ ఎస్ఎఫ్ఐ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్ తెలిపారు. పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులపాటు ఈ ప్లీనరీ సమావేశాన్ని కొత్తచెరువులోని శాంతినికేతన్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్తచెరువులో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లాలోని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజాసంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి హర్ష ,కమిటీ మెంబర్లు హరి పాల్గొన్నారు.

సజావుగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు..

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని అన్ని మండల పరిషత్

ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాల నందు గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గత కమిటీని రద్దు చేసి నూతన కమిటీని పాఠశాల యాజమాన్య కమిటీని ఎన్నికల ప్రక్రియల ద్వారా ఎన్నుకోవాలన్న సూచనల మేరకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల అధ్యక్షతన పాఠశాల యాజమాన్య కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల చైర్మన్, వైస్ చెర్మన్‌లను ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకొన్నారని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా నాగరాజు, వైస్ చైర్మన్ రాధ, కే.జీ.బీ.వీ చైర్మన్ గా వి.రాజు, వైస్ చైర్మన్ ఎస్.జయలక్షిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర-తనకల్లు: పాఠశాల అభివృద్ధికి సమిష్టిగా

ప్రణాళిక రూపొందించుకొని ముందుకెళ్దామని నూతనంగా ఎన్నుకోబడిన తన కల్లు యాజమాన్య కమిటీ చైర్మన్ రవిచంద్ర

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని బాలికల

ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా పుష్పరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రహిమాన్, జగదీష్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాం తంగా జరిగాయి. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తా మని తెలిపారు. మండల వ్యాప్తంగా జరిగిన ఎన్నికలను ఎంఈవోలు గోపాల నాయక్, మోహన్ బాబులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య

కుమార్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ తు మ్మల మనోహర్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ మండల వ్యా ప్తంగా 72 ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులను పాఠ శాల విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు-8, ప్రాథ మికోన్నత-10, ఉన్నత పాఠశాలలు -53, కస్తూర్బా పాఠ శాల1 ఉండగా విద్యాశాఖ అధికారులు ప్రశాంతంగా ఎన్ని కలు నిర్వహించారు. కార్యక్రమంలోకూటమి నాయకులు రమేష్ బాబు, సో మల ప్రకాష్ నాయుడు, కోట్ల బాబి, చరణ్, చంద్ర సేన, నంద, నారాయణస్వామి, రామాంజి, సూరి, రాజా,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తలుపుల: మండల వ్యాప్తంగా పాఠశాల

కమిటీ చైర్మన్ ఎన్నికలు మండలంలో ప్రధాన పాఠశాలలు-5, యూపీ పాఠశాలలు -7, ప్రాథమిక పాఠశాలలు-57 ఎన్నికలు నిర్వహించారు. అయితే నూతన కాలవ సంగటి వారి పల్లి ఎన్నికల వాయిదా పడగా మిగతా అన్నిచోట్ల ప్రశాంతంగా ఎన్నికల కమిటీ చైర్మన్ లు ఎన్నుకున్నారు. మేజర్ పంచాయతీలో ఉన్న ప్రధాన పాఠశాల కమిటీ చైర్మన్గా ఎద్దుల రాముడు, వైస్ చైర్మన్గా నాగలక్ష్మీ, ఉబ్బర వాండ్లపల్లి చెందిన ప్రధాన పాఠశాల చైర్మన్గా చంద్రశేఖర్ రెడ్డి, కుర్లి పాఠశాల చైర్మన్గా సూర్యనారాయణ, గుండువారిపల్లి చైర్మన్గా జనార్ధనను ఎన్నుకున్నారు. **ఎలాంటి** అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై దిలీప్ కుమార్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలో శ్రీ సత్యసాయి

జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ ఆశీస్సులతో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ గా భారతీయ జనతా పార్టీ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు నరసింహులుని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనికి సహకరించిన బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితకి అదేవిధంగా టిడిపి మండల కన్వీనర్ సోమ శేఖర్ కి ,పట్టణ అధ్యక్షులు కక్కల రఘునాథ రెడ్డికి,నిమ్మల యువ శేఖర్ ,కి నిమ్మల శ్రీధర్, బీరే వేణుగోపాల్ రాయల్ ,జనసేన సురేష్, సంతోష్, మరియు టిడిపి, జనసేన, బిజె పి నాయకులుకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ నాయకుడు బొట్టు శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, వెంక టాచలం, లక్ష్మీనారాయణ, శంకర్,షబ్బీర్‌లు పాల్గొన్నారు.

కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమిటీ ఏకగ్రీవం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లాలో అత్యధిక

సంఖ్యలో 1400 మంది విద్యార్థులు ఉన్న కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఎస్ఎంసి) కమిటీ ఏకగ్రీవమైంది. గురువారం జరిగిన ఎన్నికల్లో కమిటీ చైర్మన్ గా ధర్మరాజు వైస్ చైర్మన్ గా మమత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15 మంది కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు తెలిపారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-బొమ్మనహాల్.. బొమ్మనహాల్ మండలంలో

ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని ఎంఈఓ లు ఈరన్న, మల్లికార్జున లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ఎన్నికయ్యారు. బొమ్మనహాల్ మండలి వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విశ్వవిద్యాలయ తోపాటు 11 జిల్లా పరిషత్ హై స్కూల్ 2 ఉన్నత పాఠశాలలు, 36 ప్రైమరీ పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ఆయా పాఠశాల చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో ప్రధానోపాధ్యాయులలు కమిటీ ఎన్నికలు నిర్వహించగా టిడిపి మద్దతు దారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు చెప్పిన వారి పేర్లతో చైర్మన్గా నియమించి వ్యవహరించారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలోని మేనేజ్మెంట్ కమిటీలు ఎన్నిక కావాలని పెట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసి టిడిపికి మద్దతుదారులుగా ఉన్న వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ ల తో ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు.

విశాలాంధ్ర-తాడిపత్రి: మండల పరిధిలోని కొమలి



గ్రామంలో గురువారం మండల పరిషత్ పాఠశాలలో పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రుల సమక్షంలో పాఠశాల కమిటీ చైర్మన్ గా సుంకర పెద్దిరాజు వైస్ చైర్మన్ గా చాటల అనితాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల సమావేశంలో హెడ్మాస్టర్ శశికళ టీచర్ రిజ్వాన్ బేగం, అంగన్వాడీ టీచర్ పార్వతమ్మ ఏఎన్ఎం నాగపుష్పావతి వార్డ్ మెంబర్ ఓబులమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాప్తాడు: భారతీయ అంబేద్కర్ మిషన్ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షునిగా రాప్తాడు మండల కేంద్రానికి చెందిన మాన్లుకోసే మూర్తి ఎంపికయ్యారు. ఈమేరకు భారతీయ అంబేద్కర్ మిషన్ సంఘం వజాతీయ కార్యదర్శి దేవరపల్లి గోపాల్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ బి.అరుణ్ కుమార్ లు గురువారం మూర్తికి ధ్రువీకరణ పత్రం అందజేశారు. సమాజంలోని అట్టడుగు వర్గాల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలో 66 ప్రభుత్వ

పాఠశాలల్లో గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు (ఎస్ఎంసి) ఏకగ్రీవంగా ప్రశాంతంగా జరిగాయి. ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ ఎస్.కె హై స్కూల్ పాఠశాల చైర్మన్ గా బి.గోపాల్ వైస్ చైర్మన్గా కటిక మీనా ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు

మండలంలో ఉన్న జెడ్పీహెచ్ఎస్, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు గురువారం విద్యాశాఖాధికారులు పాఠశాల కమిటీ ఎన్నికలను పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల ఎన్నిక నిర్వహించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీకి ఎన్నికైన సభ్యులతో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించారు. అనంతరం ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత మొదటి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల కమిటీకి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మెంబర్ కన్వీనర్‌గా ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు.

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండల పరిధిలోనిబొల్లన్న గుడ్డ గ్రామం లో ని ప్రాథమిక పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. బొల్లనగుడ్డం ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా టిడిపి సానుభూతి పరులుని. ఎం. వన్నూరుస్వామి, ఉపాధచులుగా, రోజా ను విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందుకు సంబంధించిన%అ% ధృవీకరణ పత్రాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానుపాధ్యాయులు యుగంధర్ టీడీపీ నాయకులు, గోపాల్, మల్లికార్జున, వన్నూరుస్వామి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుత్తి : మండల పరిధి పాఠశాలలో

గురువారం పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రశాంతంగా విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల హెచ్ఎం ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.అనంతరం నూతన విద్యా కమిటీ చైర్మన్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన చైర్మన్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణకు కృతజ్ఞతలు తెలిపారూరికి పార్టీ తరపున ప్రత్యేకంగా అభినందించడంతో పాటు సత్కరించి సన్మానించారు.

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లాలో అత్యధిక సంఖ్యలో 1400 మంది విద్యార్థులు ఉన్న కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఎస్ఎంసి)కమిటీ ఏకగ్రీవమైంది. గురువారం జరిగిన ఎన్నికల్లో కమిటీ చైర్మన్‌గా ధర్మరాజు వైస్ చైర్మన్‌గా మమత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15 మంది కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు తెలిపారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓలు ఈరన్న, మల్లికార్జునలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఏకగ్రీవంగా చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలోని మేనేజ్మెంట్ కమిటీలు ఎన్నిక కావాలని పెట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసి టిడిపికి మద్దతుదారులుగా ఉన్న వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ ల తో ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించారు.

మండల పరిషత్ పాఠశాల కమిటీ ఎన్నిక.

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని కొమలి గ్రామంలో గురువారము మండల పరిషత్ పాఠశాలలో పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రుల సమక్షంలో పాఠశాల కమిటీ చైర్మన్ గా సుంకర పెద్దిరాజు వైస్ చైర్మన్ గా చాటల అనితాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల సమావేశంలో హెడ్మాస్టర్ శశికళ టీచర్ రిజ్వాన్ బేగం, అంగన్వాడీ టీచర్ పార్వతమ్మ ఏఎన్ఎం నాగపుష్పావతి వార్డ్ మెంబర్ ఓబులమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.మండలంలో ప్రశాంతంగా పాఠశాల కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల వ్యాప్తంగా జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి రవిచంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 72 పాఠశాలల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా పాఠశాల కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయని

అన్నారు.

విశాలాంధ్ర-అగళి : మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయి. మండలంలో 45 పాఠశాలలుండగా 45 పాఠశాలలోను ఎన్నికలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేసుకొన్నారని మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ ఎన్నికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరదరాజులు ఆధ్వర్యంలో చైర్మన్ గా రాజమ్మ, వైస్ చైర్మన్ గా లక్ష్మీనరసప్పలను ఎన్నుకొన్నారు. ఎంపికైన వారిని పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్ ,కన్వీనర్ కుమార్ స్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు పద్మావతి ఆధ్వర్యంలో ఎస్ఎంసి స్కూల్ మెనెజ్మెంట్ కమిటి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఉర్దూ హైస్కూల్ స్కూల్ కమిటీ చైర్మన్‌గా ఎస్.ఆయిషా మరియూ వైస్ చైర్మెన్ గా షాహిదా లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నబీరసూల్, మసివుల్లా, ఆరిఫ్ అలి, యాకుబ్, ప్రతిభా భారతి, ఫర్ హానా పర్వీన్, రుబీనా, షాహిద్, అల్లాబకష్, సుగుణమ్మ,పిడి.

రవీంద్రనాయక్ ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నూతనంగా నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా గోరంట్ల మండలంలో గురువారం నిర్వహించిన ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి గోపాల్

తెలిపారు. మండలంలోని 80 ప్రాథమిక,10 ప్రాథమికోన్నత, 11 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 101 ఎస్ఎంసి చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎన్నిక కాబడిన కమిటీలు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని మల్ల సముద్రం పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలల్లో మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప, సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డిల ఆధ్వ ర్యంలో స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు నిర్వ హించారు. ఈసందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జక్కసముద్రం ప్రభుత్వ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గా జయ చంద్ర, వైస్ చైర్మన్ గా కుళ్లాయప్ప, మల సముద్రం చైర్మన్ గా అమర్నాథ్, వైస్ చైర్మన్ గా శంకర్ రెడ్డి, బూదిలి వాండ్లపల్లి చైర్మన్ గా మాధవి, వైస్ చైర్మన్ గా గంగాధర్ నాయక్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణ అశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.